రాగం :
తాళం :

రచన : డా॥ ఆచార్య తిరుమల
సంగీతం :
గానం :

# 20. కోయిలా! వనరాణీ!

ప॥ కోయిలా! వనరాణీ!

వినవే నా మాట ॥కోయిలా॥

చ॥1 మల్లెలు మొల్లలు మంచి గంధాలు

మలయానిలము నెల వెన్నెల

నా తనువున అణువణువును మీటి

పలికించెనే నేడు విరహగీతాలు ॥కోయిలా॥

చ॥2 యమునా తీర పరాగ ధూళిలో

నాటి రేయి రసరమ్యకేళిలో

తేలియాడిన యీ గుండెలలో

తీయని మంటలు రగి(మిగి)లేనే ॥కోయిలా॥

చ॥3 ఎవరికి తెలుపనే నా కోరిక

ఎవరికి కలదే తీరిక

ఎదదోచిన ఆ మురళీధారికి

ప్రతి వయసూ అభిసారిక ॥కోయిలా॥